విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 29, నవంబర్, 2023 | 8 పేజీలు

సిరిబండి రహదారిని పరిశీలించిన కలెక్టరు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో పాతమార్కెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సిరిబండి రహదారిని మంగళవారం కలెక్టరు విజయరామరాజు పరిశీలించారు. సిరిబండిని తెప్పించి ట్రాక్టర్‌తో ట్రయల్ నిర్వహించారు. సునాయసంగా సిరిబండి తిరుగలేదనే వాదన వినవస్తోంది. ఇదే తరహాలో ముమ్మందు దేవరలకు సిరిబండిని వినియోగించుకోవచ్చని కలెక్టరు వెల్లడించారు. అయితే కొంత మంది భక్తులు సిరిబండి వినియోగం పట్ల విముఖత వ్యక్తంచేస్తుండగా మరికొంత మంది భక్తులు మాత్రం సిరిబండి తీరు పట్ల హర్షం వ్యక్తంచేశారు. దీంతో గత కాలంగా వివాదాస్పదమైన సిరిబండి రహదారిపై నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది.

రాయచోటికి మణిహారం..

నగరవనం

నగర వనం పనుల పరిశీలనలో కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి మండలం ఎండపల్లి గ్రామ పంచాయతీ ఎగువ అప్పవరం మణిహారంలా సందర్శకులకు ఆహ్లాదం,ఆరోగ్యం అందించేలా నగరవనం నిర్మాణాలు అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలం ఎండపల్లి పంచాయతీ ఉన్న భూములను జిల్లా కలెక్టర్ పి ఎస్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.ఎగువ అబ్బవరం సమీపంలో 80 ఎకరాల సువిశాల స్థలంలో నిర్మితమవుతున్న నగరవనానికి అనుసంధానంగా ఎండపల్లి పంచాయతీ ముసలిరెడ్డిగారి పల్లె ఒంటిమాను చెట్టు వద్దనున్న కదిరి రహదారి నుంచి రూ 34 లక్షల డిఎంఎఫ్ నిధులుతో చేపట్టి పూర్తయిన రహదారిని కలెక్టర్, ఎంఎల్ఏలు ప్రారంభించారు. అనంతరం నగరవనం పనులును అధికారులలో కలసి ఆయన పరిశీలించారు. నగరవనం నిర్మితమవుతున్న ప్రాంతాలను కలియ తిరిగారు. ఇందులో నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్, చిల్డ్రెన్స్ పార్క్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, కమ్యూనిటీ హాల్, కేఫ్, బాత్ రూమ్స్, వాచ్ టవర్, కంచాలమ్మ గండిలో ఏర్పాటు చేయనున్న బోటింగ్ తదితర అంశాలపై అటవీశాఖాధికార్లతో చర్చించారు. కొండ ఎక్కడానికి , దిగడానికి తయారు చేసిన ట్రెక్కింగ్

-2లో

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులే కీలకం

ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి : కలెక్టర్ గిరీష పిఎస్
- పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి: జిల్లా ఎస్పీ కృష్ణారావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సెక్టోరియల్ అధికారులకు సూచించారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని ప్రైవేట్ కళ్యాణమండపంలో జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి వచ్చే సాధారణ ఎన్నికల నిర్వహణపై సెక్టార్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ అధికారులకు జిల్లా కలెక్టర్ శిరీష పిఎస్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. ఎన్నికలు జరిగే సమయంలోఎక్కడ ఏమి జరిగినా వెంటనే ఇన్సిడెంట్ రిపోర్టు తమకు పంపాలన్నారు. పోలింగ్ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వరకు తీసుకొచ్చే పూర్తి బాధ్యత మీరే తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సెక్టోరియల్ అధికారులకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలపై నివేదికను కలెక్టర్ కార్యలయానికి అందజేయాలన్నారు. వల్నరబిలిటి, క్రిటికల్, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు ఇవ్వాలన్నారు.

స్వేచ్ఛాయుతంగా ఓటు వేసుకోవాలి..: ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. రూట్ మ్యాపు సెక్టార్ మ్యాపు మీ సంబంధిత తహసిల్దార్ తో సంప్రదించి తయారు చేసుకోవాలన్నారు. పిఓలు, ఏపిఓలకు సంబంధించిన ఫోన్ నెంబర్లను సెక్టోరియల్ అధికారుల వద్ద ఉంచుకోవాలని సూచించారు.

1607 పోలింగ్ కేంద్రాలు..: అన్నమయ్య జిల్లాలో 1607 పోలింగ్ కేంద్రాలు, 620 మంది సెక్టార్ అధికారులు పనిచేయడం జరుగుతుందని వీరందరూ తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

పటిష్టమైన బందోబస్తు: పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని ఎస్పి బి.కృష్ణారావు. పోలీస్ సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండేటట్లు చూడాలన్నారు. సెక్టార్ అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా

-2లో

యువతకు ఆదర్శం జ్యోతిరావు పూలే

నివాళులు అర్పించిన ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష, మేయర్ సురేష్ బాబు

-8లో

ప్రైమ్ 2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలి

లేకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటాం: గుంటి వేణుగోపాల్

-4లో

తక్కోలి ఎర్రచెరువు నుండి

అక్రమంగా మట్టి తరలింపు

- గ్రామ సచివాలయం కూత వేటు దూరంలో చెరువు అక్రమ తవ్వకాలు

విశాలాంధ్ర- సిద్ధవటం : వైఎస్ఆర్ జిల్లా సిద్ధవటం మండలం తక్కోలి ఎర్ర చెరువు నుండి మంగళవారం పట్టపగలే యదేచ్ఛగా చెరువు మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుపోవడంపై ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు నుండి అక్రమంగా కడప జిల్లా కేంద్రానికి తరలిస్తూ ఒక ట్రాక్టర్ మట్టి విలువ4000 రూపాయలు విక్రయిస్తూ ప్రభుత ఖనిజ సంపద కొల్లగొడుతున్నారని ప్రతిరోజు ప్రతినిత్యం మట్టి మాఫియా జరుగుతూ

-2లో

నందం సుబ్బయ్య హత్య, బెనర్జీ కేసులను

సీబీఐ విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నందం సుబ్బయ్య హత్య, మరియు బెనర్జీ కేసులను సీబీఐ ఎంక్వయిరీతో విచారణ చేపట్టాలని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ బెనర్జీపై జరిగిన హత్యాయత్నం కేసులో భరత్, రాములను చాపాడు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా భరత్, రాములను పోలీసులకు లొంగిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. బెనర్జీ ఒక మహిళా పట్ల ప్రవర్తించిన తీరు సరైందికాదన్నారు. ఎంతోమందిని దుర్భషలాడి వ్యాపారస్థులు బెదిరించేవాడన్నారు. బెనర్జీపై జరిగిన దాడి యాధృఛ్ఛికమేనన్నారు. పధకం ప్రకారమే నన్నుకేసులో ఇరికించారన్నారు. రాజకీయంగా నా ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తనపై ఎమ్మెల్యే తప్పుడు కేసును ఇరికించారన్నారు. నందసుబ్బయ్య హత్యపై అతని భార్య అపరాజిత

-2లో

నాగబాబును కలిసిన మలిశెట్టి

విశాలాంధ్ర - రాజంపేట: జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు నాగబాబును మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు, రాజంపేట జనసేన అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ తెలిపారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు, ఆయన వివరించారన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించినట్లు వివరించారు. అన్ని విషయాలను కూలంకూషంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రాటాల రామయ్య, భాస్కర్ పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, వీర మహిళ పోలిశెట్టి రజిత పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో పేదల జీవితాలు వెలుగు లు నెలకొన్నాయని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పేర్కొన్నారు. మంగళవారం పురపాలక పరిధిలోని నంద్యాల రోడ్డు సీతారామాంజనేయ నగర్ లోని 11వ సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్కు జగనన్నే ఎందుకు కావాలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్ర అధికారులతో స్థానికులతో కలసి సంక్షేమ పథకాలు పట్టిక బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రంగస్వామి ,మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి, రవి భూమి రెడ్డి సుబ్బరాయుడు ,వేపరాలసుబ్బారావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో భిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర - సుండుపల్లి : మారుమూల గిరిజన గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు బిక్ష ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకులు అమ్మనాయక్ తెలిపారు కార్తీక మాసం లో భాగంగా మంగళవారం గ్రామానికి చెందిన రాజమ్మ అమ్మనాయక్ గోపాల్ నాయక్ కుటుంబ సభ్యులచే వెంకటే శ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం బిక్ష ఏర్పాటు చేశారు అలాగే వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

..అధికారులే కీలకం

(మొదటి పేజీ తరువాయి) నిర్వహిస్తే ఎన్నికలను విజయవంతం చేయవచ్చునని ఇప్పటి నుంచే మీకు కేటాయించిన ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలన చేసి అక్కడ ఉండాల్సిన కనీస వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు ఓటర్ స్లిప్ తో పాటు రేషన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పోస్ పోర్టు, ఎంప్లాయ్ ఐడి కార్డు, ఏదైనా ఒకటి గుర్తింపు కార్డు తో వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు స్వేచ్ఛ వాతావరణం కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించండి. ఓటర్ల పై అధికంగా ప్రభావం చూపే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి నివేదిక ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. గతంలో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన సంఘటనలు, బైండోవర్ వివరాలను గుర్తించి ఈసారి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎస్పీ కిందిస్థాయి అధికారులకు వివరించారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర- పులివెందుల: సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యమని వైసిపి మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని వెంకటాపురం సచివాలయ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ డాక్టర్ ఛైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసి యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్ , కౌన్సిలర్లు విజయ్ నాయుడు, డానియల్ పురుషోత్తం, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, ఆంజనేయులు నాయుడు, మాజీ ఎంపీటీసీ రమణ రెడ్డిల ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు అందిన సంక్షేమ పథకాల జాబితా వాటి మొత్తం 25 కోట్ల రూపాయలకు సంబం ధించిన బోర్డింగ్ ను , పార్టీ జెండాను మనోహర్ రెడ్డి గారి చేతుల మీదుగా ఎగుర వేశారు. కార్యక్ర మంలో జేసీ యస్ చంద్ర మౌళి, చిన్న వెంకట పతి నాయు డు, ఆలమూ రు రామానాయుడు,వార్డ్ కౌన్సిలర్ లు ఖాదర్ భాష,పార్టీ నాయకులు హనుమంత్ నాయుడు, రమేష్ నాయుడు, శశాంక్ నాయుడు, రామ చంద్ర నాయుడు, శంకర్ నాయుడు, యర్రగుడి పల్లి నాయకులు ,కృష్ణ మూర్తి,కోళ్ల భాస్కర్,సూరి, రంగాపురం మధు, మహబూబ్ భాష, జయ చాగలేటి ఫక్రుద్దీన్,గంగిరెడ్డి,నాయుడు, గంగరాజు, సాంబ, సాయి, చలపతి,సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్ జగన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగాసంక్షేమ పథకాలు సృష్టించి దేశానికే ఆదర్శమయ్యాడని రాష్ట్ర గిడ్డంగు ల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్రెడ్డి, ఒంటి మిట్ట మండల వైసీపీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాసులరెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామ పంచాయతీలో ఆంధ్రప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట మండల అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలైన రైతు భరోసా, చదువుకునే పిల్లలకు తల్లి పేరిట 15వేలు అమ్మఒడి వేస్తున్నారని అలాగే 45 ఏళ్లు నిండిన బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత ద్వారా ప్రతి సంవత్సరం రూ.15వేలు అందిస్తు అక్కాచెల్లెమ్మలను ఆదుకున్న ఘనత జగన్కే దక్కుతుం దన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామీణ ప్రాంతంలోని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అక్కడే వారి సమస్య పరిష్కరించేందుకు వాలంటీరు వ్యవస్థను ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నపేరూ రు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనా రాయణ రెడ్డి, పెన్నపేరూ రు సర్పంచ్ దిబ్బయ్య, సచివాలయ కన్వీనర్ దున్నూతల రఘురామిరెడ్డి, పుల్లారెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, ఎంపీడీవో, వైద్యాధికారి డాక్టర్ హిమశ్వేత, గొల్లపల్లె పంచాయతీ వాలంటీర్లు, పెన్నపేరూరు పంచాయతీ వాలంటీర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమం త్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే భవిశ్యత్తుకు గ్యారంటీ ఉంటుం దని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్కుమార్ రెడ్డి భార్య మౌనిక, అక్క హరితలు పేర్కొన్నారు. పట్టణంలోని గోకుల్నగర్లో మంగళవారం ప్రవీణ కుమార్ రెడ్డి ఆదేశానుసారం వారు భవిశ్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ అధికారంలోకి వస్తే తెలుగుదేశం పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 అంద చేస్తామని, అలాగే తల్లికి వందనం పథకం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారం దరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు అందిస్తా మన్నారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్రెడ్డి, చంద్రబాబు రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, టీఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పెన్నానగర్ మజీద్, మెరువా మూర్తి పాల్గొన్నారు.

..మట్టి తరలింపు

(మొదటి పేజీ తరువాయి) ఉన్న చెరువుకు కూత వేట దూరంలో గ్రామ సచివాలయంలో పలు శాఖల ఉద్యోగస్తులు ఉన్నా ఎటువంటి చర్యలు తీసుకుపోవడం పై పలువురు విమర్శిస్తున్నారు. ఎవరికైనా రైతులు కావచ్చు ఇతర అవసరాలకు గ్రామ సచివాలయంలో చాలా నా కట్టి మట్టి తవ్వకాలు జరుపుకోవాలని గతంలో అధికారులు తెలియజేసిన కూడా అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మట్టి మాఫియా జరగడంపై అధికారులకు తెలిసే జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ రవాణా జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు తెలియజేశారు.

రాయచోటికి మణిహారం నగరవనం

(మొదటి పేజీ తరువాయి) రహదారులను పరిశీలించారు. కొండపైన 15 అడు గుల పగోడాను ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ చుట్టూ సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సంప్ ఏర్పాటు చేసుకుంటే వెలిగల్లు నీటిని అందిస్తామన్నారు. ఆర్ఓ ప్లాంట్ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సోషియల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ నాగమల్లేశ్వరి, రేంజ్ అధికారి రఘు ,శంకర్లను ఆదేశించారు. సందర్శకులకు ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యం అందించేలా నగరవనం నిర్మాణాలను చేపట్టాలన్నా రు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ భాష, మున్సిపల్ కమిషనర్ గంగ ప్రసాద్, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి జయపాల్ రెడ్డి, కౌన్సిలర్ నరసింహా రెడ్డి కౌన్సిలర్ మదన్మోహన్ రెడ్డి డాక్టర్ నారాయణరెడ్డి ఫారెస్ట్, పంచాయతీరాజ్, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

దేశ పురోభివృద్ధికి ఓటు వజ్రాయుధం

విశాలాంధ్ర- వేంపల్లె: దేశ పురోభివృద్ధికి ఓటు వజ్రాయుధ మని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటు వినియోగంపై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ ఓటు యొక్క విలువను వివరిస్తూ మారుమూల గ్రామం నుండి పట్టణ స్థాయి వరకు మార్పు తీసుకురాగలిగిన శక్తి ఓటుకు ఉందన్నారు. మీ పరిసర ప్రాంతాలలో ఓటు నమోదు చేసుకోనని వారిని గుర్తించి వారు నమోదు చేసుకునేటట్లు చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శివలక్ష్మి , వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి , చరిత్ర శాఖ విభాగాధిపతి బాల గొండ గంగాధర్ ,డాక్టర్ రామ కృష్ణ అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర- లింగాల: పేదల సంక్షేమమే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారని ఎంపీపీ రమాదేవి అన్నారు. లింగాల మండలం మురారిచింతల గ్రామ సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రారంభించారన్నారు. మరొకసారి జగన్ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాబాహుసేన్, చంద్రశేఖర్రెడ్డి, జగన్మోహన్రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మనోహర్రెడ్డి, నిరంజన్రెడ్డి, రమేష్రెడ్డి, నాగేంద్రారెడ్డి పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ ఏరియా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ఎస్సీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6న బద్వేల్ పట్టణంలో జరుగు ఏరియా మహాసభలను జయప్రదం చేయాలని డీహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు పడిగే వెంకటరమణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పోరు మామిళ్ల మండలంలోని ప్రతి గ్రామం నుండి దళితులు ఈ మహాసభకు రావాలని, రాష్ట్రంలో దళితులకు న్యాయం చేస్తామని కల్లబొల్లి మాటలు చెబుతూ దళితుల కు ఉన్న హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలిసేలా ఈ మహాసభలు ఉంటాయని వారు అన్నారు. దళితులు ఐక్యంగా పోరాటంకు ముందుకు రావాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు పెంచలయ్య, మండల నాయకులు ప్రసాద్, యోహాన్, బి కోడూరు నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

..సిబిఐ విచారణ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) సీబీఐ ఎంక్వయిరి హైకోర్టు నందు వేసిందన్నారు. వైసీపీ నాయకులు కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో భరత్ తల్లి సుబ్బలక్ష్మమ్మ, రాము భార్య రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-గుర్రంకొండ : మండలంలోని శెట్టి వారి పల్లి గ్రామంలో మంగళవారం సచివాలయంలో రాష్ట్రానికి జగనన్న ప్రభుత్వమే శ్రీరామరక్ష అని జడ్పీటిసి సమీన్ ముక్తియార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా బడుగు బలహీన మైనార్టీ సంక్షేమ దృష్టిలో ఉంచుకొని నవరత్నాలను రాష్ట్ర తీసుకువచ్చారని అనేక పథకాలతో నేడు రాష్ట్రంలో ప్రజలు సుఖిక్షంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సద్దుల కుమార్ ప్రత్యేక ఆహ్వానితుడు శేఖర్ ఎల్విన రమణ సచివాలయం కన్వీనర్ నాగేంద్ర పంచాయతీ కార్యదర్శి వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతి పూలే 133వ వర్ధంతి

విశాలాంధ్ర -మదనపల్లి: రాజంపేట పార్లమెంట్ కార్యాలయం దేవతా నగర్ మదనపల్లె లో తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్య దర్శి రాటకొండ మధుబాబు , జనసేన పార్టీ నాయకులు గంగా రపు రాందాస్ చౌదరి , రామాంజనేయులు, జంగాల శివరాం, రాజంపేట పార్ల మెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి గుత్తికొండ త్యాగరాజు వాల్మీకి అధికార కన్వీనర్ లక్ష్మన్న ,గాండ్ల సాధికార కన్వీనర్ వెంకటరమణ, బొంబాయి దుర్గ, మోహన్ రెడ్డి ముసలి కుంట నాగయ్య భాస్కర్ అయాబ్ ఖాన్, శ్రీరాములు ,చింటూ, ప్రణయ్ రాయల్ ఆలం వలీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని మల్లెపల్లె పంచాయతీలోని చెంచయ్య గారిపల్లె సన్నకారు రైతులకు వైఎస్సార్ జలకళను మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనం తరం ఆయన సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, సన్నకారు రైతుల కొరకు వైఎస్సార్ జలకళను ఒక రైతులకు రూ. 1లక్షా 65వేలతో బోరు, మోటార్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో భాగంగానే నవరత్నాలలో రైతులకు రైతుభరోసా, సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. సచివాలయం పరిధిలో రైతుభరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన ఎరువులను అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణ రెడ్డి , జిల్లా అడిషనల్ సీడీ నాగరత్నమ్మ, ఉపాధి క్లస్టర్ అధికారి జోబేదు, ఎంపీడీఓ వెంగ మునిరెడ్డి, వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, సోమిరెడ్డిపల్లె సహకార పరపతిసంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, ఉపాధి ఏపీఓ, హరికృష్ణ సిబ్బంది వైకాపా నాయకులు మన్నెం శంకర్‌రెడ్డి, పాలరామిరెడ్డి, జోగయ్య, ఉపసర్పంచ్ కొండారెడ్డి, పార్టీ కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీ బాలగాని సుబ్బయ్య పాల్గొన్నారు.

అబ్దుల్ గఫార్ సాబ్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర- రాయచోటి: మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్ గఫార్ సాబ్ మృతి పట్ల ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపారు. పట్టణంలోని వారి నివాసంలో హాజీ గఫార్ సాబ్ భౌతిక కాయాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు .వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీతోనూ,తనతో ఉన్న అనుబంధం గుర్తుకు చేసుకుని శ్రీకాంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మెన్ ఫయాజుర్ రెహమాన్, షబ్బీర్, ఫయాజ్ అహమ్మద్,గౌస్ ఖాన్, రియాజుర్ రెహమాన్ నివాళులర్పించారు.

క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - కమలాపురం : దాతల సహకారంతో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. కడప జిల్లా కమలాపురం నగరం చెందినవిద్యార్థిని కావేటి భవ్య శ్రీ ప్రపంచ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ "థాయిలాండ్" కు ఎంపికైన విద్యా ఎంపికైన విషయం అందరికీ తెలిసిందే ఒక పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని కావేటి భవ్య శ్రీ "కామెన్ మెన్ చారిటబుల్ ట్రస్ట్" సభ్యుల మరియు దాతల సహకారంతో కామెన్ మెన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడైనటువంటి రాజారెడ్డి చేతులు మీదుగా కావేటి భవ్య శ్రీ , తల్లిదండ్రులకు రూ. 20000. చెక్కు ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగినది. ట్రస్ట్ సభ్యుడు రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ "థాయిలాండ్" దేశానికి మన కడప జిల్లాకు మన కమలాపురం నగరం నుండి ఎంపిక కవడం ముఖ్యంగా క్రీడాభి మానులకు చాలా సంతోషకరమన్నారు.. తల్లిదండ్రులు అయినటువంటి రామకృష్ణ మాట్లాడుతూ నా కూతురు కావేటి భవ్యశ్రీ కి ఆర్థిక సహాయం చేసిన దాతలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మరి కొంత ఆర్థిక సహాయం కోసం అవసరమని తండ్రి దండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ జూటూరు విజయ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి మన ఊరు సేవాసమితి చైర్మన్ శీలం శ్రీనివాసులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : ఖాజీపేట మండలంలోని అప్పనపల్లి సచివాలయం పరిధిలోని రంగాపురం లో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం మరియు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామి రెడ్డి మరియు మైదుకూరు సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ప్రారంభించారు. అనంతరం పత్తూరు లో నూతన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేసినారు.అనంతరం శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఐ.ఐ.సీ.రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, ఖాజీపేట మండల అధ్యక్షుడు అబూబకర్ సిద్దిక్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ అచ్చు కట్ల కరీముల్లా,మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి,ఖాజీపేట సచివాలయల కన్వీనర్స్ గోపాల్ రెడ్డి, అప్పనపల్లి ఎంపీటీసీ బండి. శ్రీనివాసు లు ,వైఎస్ఆర్ సీపీ నాయ కుడు పట్టు పోగుల పుల్లయ్య, అప్పలపల్లి సర్పంచ్ పట్టు పోగుల లక్ష్మయ్య, పత్తూరు సర్పంచ్ గద్దం రేణుక,వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ కారపురెడ్డి గోపాల్ రెడ్డి,ఉప మండల అధ్యక్షుడు డి. చంద్ర భాస్కర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ మున్వర్ భాష,వైఎస్ఆర్ నాయకుడు గద్దం రామ కృష్ణ నాయుడు,ఎంపీటీసీ రాముడు, మండల కన్వీనర్ డి.మురళిమోహన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ పి.వి రాఘవ రెడ్డి,మండల సర్పంచులు, ఎంపీటీసీలు,వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంకై పాటుపడితేనే హోటళ్లకు ఆదరణ

ఫుడ్ కంట్రోల్ శాఖ అధికారి ప్రభాకర్ రావు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ రుచి శుచి ఉండేలా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించగలిగే హోటళ్లకు ప్రజాదరణ తప్పక లభిస్తుందని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం కడప హోటల్స్ అండ్ ఫుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక షాహి దర్బార్ సమావేశ మందిరంలో "హోటల్లో ఆహారం ఆరోగ్య భద్రత ఆతిథ్యరంగం చట్టాలపై" సర్వసభ్య సమావేశం, అవగాహన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఫుడ్ కంట్రోలర్ మాట్లాడుతూ హోటలర్లు ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యతనివ్వాలని వినియోగదారునికి రుచి, శుచి, ఆరోగ్యవంతమైన తాజాగా ఉన్న ఆహారాన్ని అందివ్వగలిగినప్పుడే మంచి ఆదరణ పొందగలరని అభిప్రాయపడ్డారు. హోటళ్లను పరిశుభ్రంగా ఉంచాలని, రంగులు టేస్టింగ్ సాల్టు మోతాదుకు మించి వాడడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ అంశాలపై వస్తున్న మార్పులు సూచనలతో హోటల్ సిబ్బందికి యజమానులకు తరచూ ఫాస్ట్ ట్రాక్ శిక్షణతో పాటు ఉత్తమ హోటళ్లకు హైజెనిక్ రేటింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి ఎండి షంషేర్ ఖాన్, సంఘం కార్యదర్శి ఎం. నవీన్, కోశాధికారి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,రాష్ట్ర హోటల్ల సంఘం జోనల్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి , హోటలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.యం. రషీద్ ఖాన్, ఈసీ మెంబర్ రామకృష్ణారెడ్డి, షాహి దర్బార్ ఆజం, కార్పొరేటర్ షఫీ, సభ్యులు ఫరూక్, కిరణ్ తదితరులు కె. చిన్నపరెడ్డి ఇతర అతిథులను ఘనంగా సత్కరించారు. నగరానికి చెందిన పలువురు హోటళ్ల యజమానులు సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు.

జాతీయస్థాయి పోటీలకు ఎన్నికైన దాదాపీర్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఈనెల 17,18,19 తేదీలలో రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, రైల్వే కోడూరులో నిర్వహించారు. అందులో పోరుమామిళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఇంటర్మీడియేట్ రెండవసంవత్సరం చదువుతున్న దాదాపీర్ పాల్గొని అద్భుతనైపుణ్యం కనబరచి నందున జాతీయస్థాయికి ఎన్నికయ్యాడు. అందుకు దాదా పీర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కె.నాగేశ్వర రెడ్డి, కళాశాల మిగతా సిబ్బంది అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి కళాశాలకు మంచి పేరుతీసుకు రావాలని కోరారు. విద్యార్థులుకూడా దాదాపీర్ ఎన్నికయినందుకు సంతోషం వ్యక్తపరుస్తూ కరతాళధ్వనులతో ఉత్సాహ పరిచారు.

రేపు మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం ఉదయం 10:30 గంటలకు మున్సిపల్ సమావేశ భవ నంనందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజ రై 34 అంశాలతో కూడిన అజెండా ను రూపొందించడం జరిగిందని, ఆయా అంశాలపై చర్చించాలని పిలుపునిచ్చారు.

దేవాలయాలలో నిఘా పెంచండి : ఎస్ఐ

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని హిందూ దేవాలయాలు, మసీదులు, చర్చిల నందు కార్యానిర్వాహకులు తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని నిఘా పెంచాలని మండల ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పోలీస్ స్టేషన్ నందు ఆలయాల ధర్మకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలలో జరుగుతున్న వరుస దొంగతనాల పట్ల కార్య నిర్వాహకులు తగు జాగ్రత్తలను పాటించాలని, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని నిఘా పెంచాలని, లేనియెడల కమిటీ సభ్యుల ఇద్దరు రాత్రి సమయాలలో వుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ దేవాలయాల తరుపున బ్యాంక్ అకౌంట్ చేయించి దేవాలయాలకు సంబంధించిన ఆభరణాలు, హుండీ డబ్బులను డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.

నల్ల గంగమ్మ ఆలయ పూజారి మృతి

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె మండలంలోని ప్రముఖ ప్రసిద్ధ ఆలయం శ్రీ దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ అర్చకులు వెంకట శేషాచలమయ్య మంగళవారం గుండె పోటుతో(అనారోగ్యంతో) మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు దుద్యాల గ్రామం నాయుని వారి పల్లెకు చెందిన వెంకట శేషాచలమయ్య గత కొన్ని సంవత్సరాలుగా నల్ల గంగమ్మ తల్లి ఆలయంలో ప్రధానార్చకులుగా అమ్మవారికి పూజలు చేస్తున్నారు, గత రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో తిరుపతికి వెళ్లి ఆసుపత్రిలో వైద్యం అందించినట్లు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం తిరిగి గుండెపోటు రావడంతో ఆయన మృతి చెందినట్లు తెలిపారు . ఆలయ ప్రధాన అర్చకులు మృతి చెందడంతో ఆలయ ఈవో కొండారెడ్డి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు, భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల వారు మృతికి సంతాపం వ్యక్తం చేశారు

అనాథలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : దట్టమైన నల్లమల అడవి నందు వెలసిన అవధూత కాశి నాయన జ్యోతి క్షేత్రంలో ఉన్న అనాథల కు వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దాతల సాయంతో చలిబారి నుండి అనాథలను కాపాడేందుకు ప్రతి సంవత్సరం దుప్పట్లు పంపిణీ చేస్తున్నమన్నారు. చివరి దశలో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలంటే తమ సేవాశ్రమంలో చేరవచ్చని తెలియచేశారు. కార్యక్రమంలో సేవాశ్రమం నిర్వాహకురాలు ముత్తుముల రామతులసి, సంస్థ ప్రతినిధులు మాచిరెడ్డి శ్రీనివాస రెడ్డి, సుంకె వెంకటేశ్వర్లు, జయరాంలు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి విజయం తథ్యం

విశాలాంధ్ర-అట్లూరు : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీ విజయం సాధించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు ఆంధ్ర రాష్ట్ర తెలుగు ప్రజలు సిద్ధంగా ఉండారని తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఆయన విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకున్నా రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. 73 ఏళ్ల వయసులో చంద్రబాబు నాయుడును 53 రోజులు జైల్లో పెట్టడం వైసిపి పతనానికి నాంది అన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రోశయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో ఏ కార్యకర్తకు అన్యాయం జరిగిన ముందుండి ఆర్థిక సాయంతో పాటు మాట సాయం చేస్తూ తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకుపోతున్నారన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి: జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అన్ని వర్గాల ప్రజలు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనా విధానం, ఆచరణ తీరును గమనించారని రాష్ట్రాభివృ ద్ధికి మరోమారు ఏపీకి సీఎంగా జగన న్నే కావాలని వారు కోరుకుంటున్నారని ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య గుర్తుకు తెచ్చారు. మండల పరిధి లోని పెద్దనపాడు గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. తొలుత బాలయ్య స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పార్టీ పతాకా న్ని ఎగుర వేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు అమరావతి, పెద్దన పాడు, కోడూరు గ్రామాల సర్పంచ్‌లు మార్లల ధనలక్ష్మీ, కొత్తపు వాసుదేవరెడ్డి, సీనియర్ నాయకులు మార్లల సాంబశివారెడ్డి, ఎంపీడీఓ రంతుల్లయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్టీపీపీలో ఇంజనీర్ల ఆందోళన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇక్కడి సమీపం లోని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్టీపీపీ) లో ఉత్పత్తికి తగ్గట్లు మ్యాన్‌పవర్ ఉండాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమలోని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆందోళన చేపట్టారు. అనేక సందర్భాలలో ఈ విషయమై వినతులు చేసినా పట్టించుకోకపోవడంతో ఆందోళన కు దిగాల్సి వచ్చిందని వారు అన్నారు. పరిశ్రమలో 90శాతం ఉత్పత్తి జరుగు తుండగా అందుకు అనుగుణంగా అసిస్టెంట్ ఇంజనీర్ల నియామ కాలు జరగలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి ఆ మేరకు నియామకాలు జరపాలని వారు డిమాండ్ చేశారు.

'విద్యార్థి మేలుకో... భవిష్యత్తు కాపాడుకో' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజంపేట: పట్టణంలోని పార్లమెంటు క్యాంపు కార్యాలయం నందు మంగళవారం తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ ఆధ్వర్యం లో "విద్యార్థి మేలుకో.... భవిష్యత్ మార్చుకో " పోస్టర్లను రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆవిష్కరించారు. ముందుగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ జగన్ రెడ్డి సీఎం అయ్యాక ఎక్కువ శాతం విద్యార్థులే నష్టపోయారని, విద్యార్థులకు మేనమామగా ఉంటానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి ఒక కంస మామగా తయారై విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమ ర్శించారు. 2024 లో చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకునే అంత వరకు టిఎన్ఎస్ఎఫ్ నిరంతరయంగా విద్యార్థు ల్లోనే ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల సీనియర్ నాయకులు జి.వి.సుబ్బరాజు, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేంద్ర,రైల్వే కోడూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు పల్లెపుశివకుమార్,టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు సుహేల్ సాయి హేమంత్, సుభాన్, దినేష్ వంశీకృష్ణ, మహేష్, సురేష్,అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెచప్పుడు సీఎం వైఎస్ జగన్: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నాలుగేళ్లుగా రాష్ట్రం లో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటి తలుపుతట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల గుండెచప్పుడుగా మారారని అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కోట్ల మంది ప్రజలు అండగా నిలిచారని స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి అన్నారు. పురపాలిక పరిధిలోని 5వ సచివాలయ ప్రాంగణంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్ర మం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, శ్రేణులతో కలిసి తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగనన్నను మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నా రు. ప్రజల అండ ఉన్నంత కాలం జగన్‌ను ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. విపక్ష పార్టీల దుష్ప్రచారా లను నమ్మవద్దని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాసరి లక్ష్మీదేవి, వెంకటలక్షుమ్మ, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దాసరి వెంకటశివారెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి, ఎర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రైమ్ 2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలి

లేకుంటే సీఎం పర్యటనను అడ్డుకుంటాం: గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖలో నూతనంగా ప్రవేశ పెట్టిన ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ విధానాన్ని ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప పర్యటనను అడ్డుకుంటామని దస్తావేజు లేఖరుల వృత్తి పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి వేణుగోపాల్, నగర అధ్యక్షులు ఉల్లి .సంజీవ రాయుడు నగర నాయకులు కే. ఓబులేసు, రామకృష్ణారెడ్డి, లోక నాథం, వై. సుబ్బరాయుడులు తెలిపారు. స్థానిక పాత రిమ్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ 2.0 విధానం వలన వేలాదిమంది దస్తావేజు లేఖరులు ,స్టాంప్ వెండర్లు జీవనోపాధి కోల్పోయి వీధులపాలు అవుతారని జీవనోపాధి కల్పించాల్సిన ప్రభుత్వం జీవనోపాధి లేకుండా చేయడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రైమ్ 2.0 విధానాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేక రుల సమావేశంలో మైదుకూరు సుబ్బ రాయు డు ,యాకోబు, మహేష్, హరి ,శంకర్, ఎగ్బాల్, వై.శ్రీనివాసులు, వహబ్, నాగమల్లయ్య ,షంషేర్, చెన్నారెడ్డి, స్టాంపు వెండర్లు శ్రీనివాసులు రెడ్డి ,శంకర్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, సూరి డిటిపి ఆపరేటర్లుతదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులు

సబ్ స్టేషన్ ప్రారంభించకుండానే వెనుతిరిగిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సుండుపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణాలకు భూమి పూజ, నిర్మాణాలు పూర్తయిన వాటికి శిలాఫలకాలు వేసి ప్రారంభించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అదేవిధంగా సుండుపల్లి మండలంలో సబ్ స్టేషన్ పూర్తి కావడంతో ప్రారంభించే కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఎం ప్రసంగం జరుగుతుండగానే శిలాఫలకం ఏర్పాటుచేసిన షెడ్యూల్ ను ఏర్పాటుచేసిన స్క్రీన్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. సుండుపల్లిలో శిలాఫలకం ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే శిలాఫలకంలో తన పేరు చివరన ఉండడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెంటనే అక్కడి నుండి వెనుతిరిగారు. శిలాఫలకంపై ప్రోటో కాల్ లేకపోవడం, చివరన ఎమ్మెల్యే పేరు ఉండడంతో ఆయన సబ్ స్టేషన్ ను ప్రారంభించ లేదు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మల్లికార్జున్, ఈ ఈ నరహరి, ఓ ఎస్ డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మణికంఠ భగవత్ సంకల్పం పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - సుండుపల్లె : అయ్యప్ప భక్తులకు మణికంఠ భగవత్ సంకల్పం పుస్తకాలను ఉచితంగా అందజేసినట్లు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు లయన్ కల్లూరు బాల ఎల్లారెడ్డి తెలియజేశారు.అయ్యప్ప మాలాధారణ చేపట్టిన భక్తులకు పూజా విధానం నియమనిష్టలు భజన కీర్తనలు తెలుసుకునేందుకు కోసం పించా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ పొందిన అయ్యప్ప సేవ తత్పరుడు లయన్ బాల ఎల్లారెడ్డి ఈ ప్రాంతంలోని అయ్యప్ప భక్తులకు నియమ నిబంధనలు తెలిపేందుకు కోసం మణికంఠ భగవత్ సంకల్పం అనే పుస్తకాన్ని ముద్రించి మంగళవారం సుండుపల్లె అయ్యప్ప గురు స్వాములకు కు అందజేసి అయ్యప్ప భక్తులకు పంపిణీ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గురుస్వామి ధనుంజయ రెడ్డి భగీరథరెడ్డి అయ్యప్ప భక్తులు రమేష్ ఆచారి బాబు రెడ్డి జెసిబి రాజా సాయి స్కూల్ కరస్పాండెంట్ జనార్ధన్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు రాజారెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ వ్యవస్థ ఉత్తమమైనది

విశాలాంధ్ర-పులివెందుల: భారత రాజ్యాంగ వ్యవస్థ అత్యుత్తమైనదని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబులరెడ్డి కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలనుసారంగా వేంపల్లి వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ల ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య రాజ్యాంగ పరిరక్షణ అంశం మీద డిబేట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతో శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తగా డాక్టర్ పి .రాధిక. సి మల్లేశ్వరమ్మ వ్యవహరించారు. కార్యక్రమానికి జ్యూరీ మెంబర్స్ గా ఎస్ నాగేంద్ర , వి గంగాధర్ డాక్టర్ యల్ నాగలక్ష్మి దేవి పాల్గొన్నారు. అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఓఎస్ డి అనిల్ కుమార్ రెడ్డికి ఘన సన్మానం లభించింది. పులివెందుల నియోజకవర్గం ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ రెడ్డికి ఇటీవల ఐఏఎస్ గా పదోన్నతి పొందిన నేపథ్యంలో పులివెందుల వైసిపి మండల పరిశీలకులు మూలి బలరామిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, కాంట్రాక్టర్ పాపయ్యల ఆధ్వర్యంలో సత్కరించారు. అనిల్‌కుమార్‌రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించారు.

జెండర్ బెస్ట్ వైలెన్స్ ర్యాలీలో మేడా

విశాలాంధ్ర - సుండుపల్లె : జాతీయస్థాయి అవగాహన ప్రచార ఉద్య మంలో భాగం గా సుండుపల్లి మండలంలో మహిళా సంఘాలతో జెండర్ బెస్ట్ వైలెన్స్ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా వెంకట మల్లి కార్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింస అత్యాచారాలు, లింగ వివక్ష, ఇతర సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం, అలాగే మహిళలను విద్యావంతులు చేయడం,బాలివాహన నిరోధించ డం, మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ, పోషణ విషయాలు గురించి తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం మహిళల చేత పురుషుల చేత ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎండిఓ ఆఫీస్ ప్రాంగణం నుంచి ర్యాలీని ప్రారంభించి వివిధ స్లోగన్స్ నిదానాలు చేస్తూ జెండర్స్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల అధ్యక్షురాలు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు జెసిఎస్ కన్వీనర్లు వైయస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు కార్యకర్తలు సీసీలు, వివో ఏలు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి వాలంటీర్

విశాలాంధ్ర- లింగాల: ప్రజల కు ప్రభుత్వానికి వాలంటీర్ వార ధి వంటి వారని మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకుడు మల్లికార్జునరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల కు చేరవేయ డంతో వాలంటీర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని వారు ప్రశం సించా రు. ఇలాగే సేవచేసి మన్నలు తేవాలని, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని వారు ఆకాంక్షిం చారు. ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ వాలంటీర్ల హాజరుశాతం దారుణంగా ఉందన్నారు. సోమ,బుధ,శుక్రవారా లల్లో ఆయా సచివాల యాల పరిధిలోని హాజరు తప్పని సరిగా వేయాలని ఆయన ఆదేశించారు.

రాష్ట్రానికి శాశ్వత సీఎం జగన్ కావాలి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఆంధ్రప్రదేశ్కు శాశ్వతం గా వైఎస్జగన్ మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని అప్పుడే మనం కలలుగన్న స్వరా జ్యం అవుతుందని రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణు గోపాల్రెడ్డి, ఒంటిమిట్ట వైసీపీ కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండ లంలోని పెన్నపేరూరు గ్రామపంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణు గోపాల్రెడ్డి, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివా సు లురెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణ, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, సచివాలయ కోఆర్డినేటర్ రఘురామిరెడ్డి, పెన్నపేరూరు సర్పంచ్ దిబ్బయ్య ముఖ్య అతిథులుగా హాజరై వైసీపీ జెండా ఎగురవేశారు.

క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

విశాలాంధ్ర-పులివెందుల: క్షయవ్యాధి ప్రాణాంతకం కాదని, సంపూర్ణ చికిత్స, మంచి ఆహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధిని నిర్మూలించవచ్చని టీబీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ నిజాముద్దీన్ అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా మంగళవారం వేంపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో పవర్ గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్లు వైద్యనాథ్, రామ్మోహన్, బాల గుర్రప్ప, శేఖర్,సుబ్బయ్య, టీబీ సూపర్వైజర్లు కుమార్, లక్ష్మీతేజ, ల్యాబ్ టెక్నిషన్లు విజయదాస్, శశికళ, రాముసాయక్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకేంద్రాలను వర్చువల్గా ప్రారంభించిన సీఎం జగన్

హాజరైన కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: తాడేపల్లి క్యాంపు కార్యాల యం నుండి అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ద్వారా గాలి వీడు, టి.సుండుపల్లి మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన రెండు 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రాలు,సంబంధిత లైన్లను వర్చువల్ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. గాలివీడులో రూ.28.44 కోట్లు,టి.సుండుపల్లిలో రూ.28.35 కోట్ల వ్యయంతో నూతనంగా 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రం మరియు సంబంధిత లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గాలివీడులో నూతనంగా నిర్మించిన 132-33కేవీ విద్యుత్తు ఉప కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, స్థానిక ఏమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి పాల్గొన్నారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ గాలివీడు, టి. సుండు పల్లి ప్రాంతాలలో అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ, గృహరంగం అవసరాలు తీర్చుటకు ఈ 132-33 కెవి విద్యుత్ ఉపకేంద్రాల ను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిం చడం జరిగిందన్నారు. గాలివీడు విద్యుత్ ఉపకేంద్రం ద్వారా గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండ లాలు, టి.సుండు పల్లి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా టి సుండుపల్లి, సంబేపల్లి,వీరబల్లి మండలంలోని కొన్ని ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందన్నారు. అలాగే ఈ విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా వ్యవసాయ రంగము నకు పగటిపూట తొమ్మిది గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడంతో పాటు గృహ, ఇతర రంగములకు మెరుగైన విద్యుత్ అందుతుం దన్నారు. అంతేగాక లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తద్వారా విద్యుత్ ప్రసార నష్టములు, అంతరాయాలు తగ్గుతాయన్నారు. ముఖ్యమంత్రి వర్చువల్ సమావే శం అనంతరం ఉప కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన గాలివీడు, టి. సుండుపల్లి 132-33కేవీ విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవ శిలాఫలకాల ను జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, స్థానిక ఏమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జిల్లా పద్మావతమ్మ,వైఎస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,విద్యుత్ శాఖ ఎస్ఈ బాబు రాజేంద్ర,ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఈ అచ్యుత రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, సోలార్ పవర్ డిఈఈ శివశంకర్ నాయుడు, తాసిల్దార్ దైవాదీనం, ఎంపీడీవో శేఖర్ నాయక్, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

మిట్స్లో ఆత్మహత్యలపై నివారణపై అవగాహన

విశాలాంధ్ర - మదనపల్లె: సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు ఏం.ఎస్.ఆర్ క్లబ్ వారు ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వై. శ్రీధర్ రెడ్డి, డయాబెటాలజీ మరియు డాక్టర్. సుజయ్ ఎన్.ఎమ్ లు పాల్గొన్నారు. కార్యక్రమం లో ముందుగా ఏం.ఎస్.ఆర్ క్లబ్ వారు వివిధ స్కిట్ లతో ఆత్మహత్య చేసుకోవడం ఎంత తప్పో వివరిం చారు. కార్యక్రమం లో డాక్టర్ వై. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఓడిపోవడం తప్పు కాదు, విజయానికి అది ఓ మెట్టు మాత్రమే అని విద్యార్థులు గ్రహించాలని అన్నా రు. కానీ మారు తున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక, వ్యక్తిగత, మానసిక.. ఇలా ఎన్నెన్నో కారణాలతో తనువు చాలిస్తున్నారు. ఒకరు సూసైడ్ చేసుకుంటే దాని ప్రభావం దాదాపు 135 మందిపై పడుతుందని అమెరికన్లు చేసిన ఓ అధ్యయనంలో గతంలో వెల్లడైందన్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 10వ తేదీని ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమం లో ఇంటర్ నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ విజయ లక్ష్మి, ఏం.ఎస్.ఆర్ క్లబ్ కో ఆర్డినేటర్ షాహీద్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : సీఐ

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఎర్రచందనం అక్రమరవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకొని ఉక్కుపాదం మోపి కేసు నమోదు చేస్తామని ఒంటి మిట్ట సీఐ పురుషోత్తమ రాజు, ఎస్ఐ మధు సూదన్రావు అన్నారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు కడప ఎర్రచందనం టాస్క్ఫోర్స్ అధికారులు అండ్ లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం 8.30 గంటల సమయం లో ఒంటిమిట్టలోని నర్వకాటిపల్లె గ్రామ పరిధిలో అటవీ ప్రాంతంలోని రిజర్వుడు ఫారెస్టు శేషాచలం అడవుల్లో కొంత మంది స్మగ్లర్లు ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడు తున్నారని సమాచారం మేరకు మెరుపుదాడులు చేసి 04 ముద్దాయి పట్టుబడినట్లు 01 ముద్దాయి పారిపోయి నట్లు నేరస్త లంలో 14 ఎర్రచందనం దుంగలు వాటి బరువు 200 కేజీలు, ఒక మోటారు సైకిల్, 3 సెల్ఫోన్లు, ఒక గొడ్డలి స్వాధీనం చేసుకున్నట్లు ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదన్ రావు తెలిపారు. అరెస్టయిన ముద్దాయిల పేర్లు ఓనం రామకృష్ణ (32), దయ్యాల పెంచలయ్య (32), షేక్ మహబూబ్ బాష(32)), షేక్ వలీబాష (22)లను అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు వారు తెలిపారు. పారిపోయిన ముద్దాయిల పేర్లు నరసింహులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుబ్బయ్య, నారాయణ పాల్గొన్నారు.

వైసీపీ నేతలకు రాజకీయ అవగాహన లేదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కనీస రాజకీయ అనుభవం లేని వైసిపి నాయ కులు శ్రీనివా సులు రెడ్డి, మాధవి రెడ్డిల గురించి తెలుసు కొని మాట్లాడాలని తెలుగు దేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం గాయత్రి టవర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి గత 50 సంవత్సరా లుగా కడపలో నివాసముంటున్నారని తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు అయిందని అభివృద్ధి ఏమి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మా నాయ కులు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ముస్లింల కొరకు కడపలో హజ్ హౌస్ ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలో ఎక్కువ మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ కూడా శ్రీనివాసులు రెడ్డి తీసుకొచ్చారని తెలిపారు. వైసీపీ వారి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఘనత వాసు దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీ సురేష్, జిలాని భాష, పాలంపల్లె సుబ్బారెడ్డి, జమీల్, జియావుద్దీన్, రాజశేఖర్, రంజిత్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-కొండాపురం: వర్షపు చుక్క పడక అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో ఉంటే జిల్లా వాసి ముఖ్యమంత్రిగా ఉండి కూడ కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాల్సింది పోయి మొండి చేయి చూపడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని బీజేపీ కిసాన్మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇరగం రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులును కలిసి వెంటనే జిల్లాను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వర్షం కురవకపోవడంతో జిల్లా వ్యాప్తంగా విత్తనం మొలకెత్తలేదని, అక్కడక్కడ జొన్న, మినుము పంటలు సాగుచేసిన రైతులు పంటలు ఎండిపోవ డంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జమ్మలమడుగు ఇంచార్జ్ కొండయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మానందారెడ్డి, సురేష్కుమార్, గురుశేఖర్రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఈనెల 18, 19వ తేదీన గుంటూరు జిల్లా తెనాలిలోని జెఎంజె మహిళ కాలేజీలో రాష్ట్రస్థాయి టైక్వాండో ఛాంపియన్ షిప్ లో కడప జిల్లా పోరుమామిళ్ల వారియర్స్ టైక్వాండో క్లబ్బుకు చెందిన ఏ. నదీష్, సి .పునీత్ వి.నాగ దీపిక జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినారు. డిసెంబర్ 1వ తేదీ నుండి 3 వ తేదీ వరకు డెహ్రా డూన్ లో జరగబోతున్న జాతీయస్థాయి పోటీల్లో ఎంపిక అయ్యారు అని. కోచ్ సి.సుభాష్ రఫీ తెలిపారు. జాతీయ సాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులను జిల్లా టైక్వాండో కార్యదర్శి నాయబ్ రసూల్, అభినందించారు.

కుల గణనతోనే బీసీలకు న్యాయం

– రాజ్యాధికారం దిశగా త్వరలో రాజకీయపార్టీ
-ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు

మదనపల్లి రూరల్ : జనాభా ప్రాతిపదికన కులగణన చేపట్టి, 50 శాతం రిజర్వేషన్అమలుచేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలతో సమావేశమై, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన కోసం రాయలసీమ పర్యటనలో భాగంగా మంగళవారంఅన్నమయ్య జిల్లా మదనపల్లెకు విచ్చేశారు. స్థానిక ప్రెస్క్లబ్లో బీసీసంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సహజీవన్బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ బీసీకులాల స్థితిగతుల్లో మార్పు రాలేదన్నారు. రాజకీయపార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగావాడుకుంటూ, స్వప్రయోజనాలకు వాడుకుంటూ, కులాలు, మతాలు,ప్రాంతాలుగా విభజిస్తూ ఛిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. బీసీల నుంచిప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు ఎన్నికల సమయంలో బీసీలనిచెప్పి ఓట్లుదండుకుంటున్న ప్రజాప్రతినిధులు, ఎన్నికయ్యాక బీసీలగురించి చట్టసభల్లో కనీసం మాటవరసకైనా ప్రస్తావించ చకపోవడం దారు ణమన్నారు. 1931లో జరిగిన కులగణన తర్వాత దేశంలో నేటికీజరగకపోవడం దురదృష్టకరమన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకుఏకమవ్వాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను కలుపుకునిరాజ్యాధికారమే అంతిమలక్ష్యంగా, అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నఆశయంతో త్వరలో రాజకీయ పార్టీ నిర్మాణానికిప్రయత్నిస్తున్నామన్నారు. బీసీలు ఆధిపత్యకులాల చేతిలో కీలుబొమ్మలుకాకుండా అస్తిత్వం కోసం పోరాడుతూ, వారి ఓటును వారికే వేసుకుంటేతప్పక రాజ్యాధికారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం యువజన అధ్యక్షులు క్రాంతికుమార్, నాగరాజు,సిద్దయ్య, శ్రీదేవి, మురళీ బీసీ కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

విశాలాంధ్ర–మదనపల్లె రూరల్ :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మంగళవారం మదనపల్లి బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాల కృష్ణ మూర్తి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి ని పురస్కరించుకొని స్థానిక కళాశాల విద్యార్థినులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యాకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. అంతే కాకుండా సమాజంలో అసమానతలపై పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

టిడిపి జనసేన కలిసికట్టుగా పనిచేస్తాం.. తంబళ్లపల్లిలో జెండా ఎగరవేస్తాం

టిడిపి, జనసేన నాయకుల ఉద్ఘాటన

ధతంబళ్లపల్లి నియోజకవర్గం లో టిడిపి జనసేన కలిసికట్టుగా ముందుకు స్వాగతం రాబోయే రోజుల్లో నియోజక వర్గంలో జండా ఎగరవేస్తామని ఆ పార్టీ నాయకులు టిడిపి ఇన్చార్జి శంకర యాదవ్ జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ లు అన్నారు మంగళ వారం బి కొత్తకోటలోని స్థానిక షాది మహల్ లో నియోజకవర్గ టిడిపి జనసేన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిడిపి ఇన్చార్జ్ శంకర్ యాదవ్ జనసేన చిత్తూరు జిల్లా ఉమ్మడి అధ్యక్షులు హరిప్రసాదులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టిడిపి జనసేన కలిసికట్టుగా పనిచేసే నియోజక వర్గం లో గెలిపే దిశగా ముందుకు సాగతామని వారు అన్నారు అలాగే కార్యకర్తలకు పార్టీ అభివృద్ధి ఇరుపాటీలు కలిసికట్టుగా ఎలా ముందుకు సాగాలి అని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో తంబ ళ్లపల్లె నియోజకవర్గ పరిశీ లకులు గురవా రెడ్డి, జనసేన పార్టీ నాయకులు అమర నారాయణ, సుభాషిణి, సాయినాథ్, మధు, తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ లు నారాయణస్వామి రెడ్డి, ఆనంద రెడ్డి, పాలగిరి సిద్దా, రెడ్డెప్ప రెడ్డి, వెంకటరమణ, సురేంద్ర, నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, పిటీఎం క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ బి కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్ తమకం శ్రీనివాసులు షమీ జనసేన పార్టీ మండల అధ్యక్షులు, తెలుగు యువత, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్, బూత్ ఇంఛార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు, ఇతర అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా పూలే వాదమంటే మనుస్మృతిపై యుద్ధమే

విశాలాంధ్ర–మదనపల్లి : మనుస్మృతి విధించిన అనాగరిక ఆచారాలపై తుదిశ్వాస వరకూ పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని, మహాత్మా పూలే వాదమంటే మనుస్మృతిపై యుద్ధం చేయడమేనని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక బాస్ కార్యాలయం వద్ద మహాత్మా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని వీసీకే పార్టీ – భారతీయ అంబేడ్కర్ సేన బాస్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈసందర్భంగా వీసీకే – బాస్ నాయకులు మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి శివప్రసాద్ మాట్లాడుతూ పూలే కాలం నాటికి భారత సమాజంలో ఉనికిలో వున్న మూఢ విశ్వాసాల కారణంగా, ఎక్కువమంది ప్రజలు హింసకు గురయ్యే వారని చెప్పారు. భారత సమాజంలో పురోగమనం లేకుం డా చేసిన మను స్మృతి నియమాలను దిక్కరించి, సూద్రు లకు – స్త్రీలకు పూలే చదువు నేర్పించారని చెప్పారు. ఈకార్యక్రమంలో బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, ఎస్బీఐ రిటైర్డ్ చీఫ్ మేనేజర్ వి. మునివెంకటప్ప, వీసీకే పార్టీ మీడియా వింగ్ స్టేట్ సెక్రటరీ టి.ఎ. పీర్ బాషా లతోపాటు వీసీకే, బాస్ నాయకులు చాట్ల బయన్న, సొన్నికంటి రెడ్డెప్ప, రాయల్ సూర్య, తలారి కృష్ణ, బురుజు రెడ్డిప్రసాద్, బి. నర్సీ, వేంపల్లి రవి, కార్పెంటర్ రవి, నాగేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన సాయి చరణ్ రెడ్డి

విశాలాంధ్ర–కలికిరి:రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నీ తిరుపతి స్వగృహమునందు కలికిరి వైసిపి యూత్ లీడర్ సాయి చరణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్చాలు అందించడం జరిగింది. సాయి చరణ్ రెడ్డి కలికిరి మండలం పలు అభివృద్ధి కొరకు సంభాషించారు. మరియు వైసీపీ యువ కార్యకర్తలకు అన్ని విధాల సహాయం చేయాలని మిథున్ రెడ్డి ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

టిడిపిని ఆదరించండి

విశాలాంధ్ర–పీలేరు: జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అలాగే టిడిపి పార్టీని ఆదరించాలని టిడిపి పార్టీ నాయకులు వసంతల రాజా,వరం పార్టీ రెడ్డప్పరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా పీలేరు మండలం వేపులబైలు గ్రామం కురవపల్లి లో భవిష్యత్తుకు గ్యారెంటీ సమోదు కార్యక్రమంలోవారు పాల్గొన్నారు.టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు బాబు గ్యారంటీ కరపత్రాలను పంచుతు ప్రజలను చైతన్య పరుస్తూ వారికి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో బీసీలకు భద్రత కరువైందని అది బీసీలకు సముచితస్థానం, ప్రాధాన్యత టిడిపి తోనే సాధ్యమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోవసంతలరాజా, వి.రెడ్డెప్ప రెడ్డి.వి. చంద్ర,టీ. వెంకట్రామిరెడ్డి,శ్రీరాములు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే మన భవిష్యత్తుకుగ్యారంటీ

విశాలాంధ్ర –వాల్మీకిపురం :బాబు తోనే మన భవిష్యత్తుకు గ్యారంటీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని నమాజ్ కట్ట ప్రాంతంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమము నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం మల్లికార్జునరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముని వెంకటరమణ,సీనియర్ నాయకులు కోసూరి చంద్రమౌళి, పీవీ నారాయణ,సైదు, కేకే నాయుడు, మైనార్టీ నాయకులుకువైట్ సయ్యద్ భాష, సయ్యద్ షఫీ, తాహిర్ అలీ, గాంధీపేట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మనభవిష్యత్తు :నీళ్ల భాస్కర్

విశాలాంధ్ర–వాల్మీకిపురం:బడుగు బలహీన వర్గాలు పేదల సంక్షేమం దృష్ట్యా జగనన్నే మన భవిష్యత్తని అంటున్నారని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు నీళ్ల భాస్కర్ అన్నారు. ఏపీకి మళ్లీ జగన్ ఎందుకు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన ప్రజలు సంక్షేమం కోరుకుంటున్నారని మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే తమ భవిష్యత్తు బాగుంటుంది అని ప్రజలు అంటున్నా రని ఆయన అన్నారు.ప్రభుత్వ పథకాలను అమలు తీరును ప్రజలతో క్షుణ్ణంగా విశ్లేషించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, సచివాలయ మండల కన్వీనర్ రాయుడు,ఆనంద,ఎంపీడీవో షబ్బీర్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, సచివాలయ అధికారులు, కార్యదర్శులు, వాలంటీరులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేపమే వైసిపి లక్ష్యం-ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర–పీలేరు: ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యమని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు,సంక్షేమ ఫలాలు, రాయితీలు, ప్రతి ఇంటికి తిరిగి వారి ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా దానిపై ఆరా తీశారు. ప్రజల నుండి మంచి అనూహ్య స్పందన లభిస్తున్నది అలాగే ప్రతి ఇంటికి వైయస్సార్సీపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజలు తెలపడంతో మరోసారిజగన్ ను సీఎం చేయాలని వైసిపి నీ ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన వైసిపి ప్రభుత్వం లో ఆర్థిక లోటు ఉన్నా కూడా సీఎం జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషిచేసి సాహిూ సపేతమైన సంక్షేమ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు అర్హులైన లబ్ధిదారులకు అందజేసే విధంగా చేశారని అన్నారు. ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమములో పీలేరు మండలం తలపలలో జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు హబీబ్ భాషా, వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి,16వ వార్డు సభ్యులు అభిద్,ఎంపీటీసీ విక్టరీ వెంకటరమణారెడ్డి, తలపల గ్రామ సర్పంచ్ మరియు అమర్నాథరెడ్డి,వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చింతల అభిమానులు పాల్గొన్నారు.

వన్ టైమ్ సెటిల్మెంట్ సద్వినియోగం చేసుకోవాలి: ఛైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండలంలోని విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ లో రుణాలు పొందిన వ్యవసాయ రైతులు వన్ టైమ్ సెటిల్మెంట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ ఛైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు కోరారు. మంగళవారం తమ ఛాంబర్ వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కన్న తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికి 20 లక్షల రూపాయలు వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు కూడ రుణాలు మంజూరు చేస్తామన్నారు. 31 డిశంబర్ 2023 ఆదివారం సాయంత్రం 4 గంటల లోపు పాత బకాయిలు చెల్లించిన వారికి కొత్త రుణాలు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. ఎల్టీ లోన్లు 3 లక్షల రూపాయిలు వరకు క్రాప్ లోన్లు మంజూరు చేస్తామన్నారు. పాత బకాయిలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జిల్లాలో పది, ఇంటర్ పరిక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా కొమ్ముకాస్తున్నారని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వారు విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్ళ మండల పరిధిలోని కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు పది, ఇంటర్మీడియట్ పరిక్షల ఫీజులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికముగా వసూలు చేస్తూ విద్యార్థులను నిలువుదోపిడి చేస్తున్నాయని వారు అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారులకు ముడుపులు అందడం వల్లె అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోలనలు చేపడతమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు విజయ భాస్కర్, గురుమోహన్లు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అంబలం పూజ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలం లోని కుర్నూ తల బ్యాంక్ సమీపంలో గోవిందు వెంకటేశు కుమారులు గోవిందు నాగరాజు, గోవింద్ శ్రీకాంత్, గోవిందు సురేష్ ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. రమణ గురుస్వామి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి విగ్రహానికి మొదట అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూలతో అలంకరించారు. అంబలం పూజలో అరటి మండపాలతో ఏర్పాటుచేసిన అంబలానికి ప్రత్యేక పూలతో అలంకరించారు. వినాయక స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి చిత్రపటాలకు ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అంబలం పూజకు లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, సుండుపల్లి, రాయచోటి మండలాల నుండి అయ్యప్ప మాలధారణ ధరించిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం గోవిందు వెంకటేష్ కుటుంబ సభ్యులు అన్న ప్రసన్నం(భిక్ష) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి వెంకటేశు, గురుస్వామి గంగయ్య, గురు స్వామి రమణ, గురుస్వామి వేణుగోపాల్, గురుస్వామి బుజ్జి ,అయ్యప్ప స్వాములు ,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎంఏ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కలెక్టర్ గిరీష లు అన్నారు. జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట బ్రిడ్జి వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు లతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు పాల్గొన్నారు . ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా,కాంతి రేఖగా నిలిచారన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా జగన్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోం దన్నారు. బిసి లంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ అని సీఎం జగన్ నిరూపిం చారన్నారు. 56 బిసి కార్పొరేషన్ల కు ఒకే సారి పాలక మండల్లను ఏర్పాటు చేశారన్నారు జిల్లా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, డిసిసిబి డైరెక్టర్ సేర్ వెంకట్రామిరెడ్డి, బిసి సెల్ విజయభాస్కర్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ఆసీఫ్ అలీఖాన్, కొలిమి ఛాన్ బాష, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, ఫయాజ్ అహమ్మద్, షబ్బీర్, గౌస్ ఖాన్, అల్తాఫ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్,కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-రామాపురం: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభయాన్ ఆయు ష్మాన్ .భారత్ పీఎం కిసాన్ ఉజ్వల గ్యాస్ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని లక్కిరెడ్డి పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. రామాపురం మండలంలో ప్రజా సంకల్ప యాత్ర ఎంపీడీవో హైదర్ వల్లి ఆధ్వర్యంలో నల్లగుట్ట పల్లె. శుద్ధ మల్ల. గ్రామ సచివాలయంలో మంగళ వారం ప్రజలతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశ పెట్టిందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని చెప్పారు. ప్రధానంగా పెన్షన్లు పక్కా భవనాలు రైతులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం అందిస్తు న్నారని ఆయన అన్నారు నల్లగుట్ట పల్లె గ్రామ సర్పంచ్ నాగ భూషణ్ రెడ్డి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పేరుతో ఏర్పాటు చేసిన ఆరోగ్య పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సి వి సుబ్బారెడ్డి ఉజ్వల కనెక్షన్ కింద పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నవారు వివిధ రకాలైన క్రీడలకు సచివాలయంలో పేరు నమోదు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి హైదరవల్లి చెప్పారు. ఈ కార్యక్రమంలో రామాపురం ఎస్బిఐ మేనేజర్, స్థానిక పంచాయతీ సెక్రటరీ విమల అన్ని శాఖల అధికారులు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం సదవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ బి రామమోహన్ కోరారు. మంగళవారం శ్రీసాయి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఓటు నమోదుపై విద్యార్థిని విద్యార్థులకు జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండి కొత్తగా నమోదైన యువ ఓటర్లపైనే ఉన్నదన్నారు. ఓటు నమోదు పై స్థానికులలో చైతన్యం తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఒకరు ఒక ఓటు మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. రెండు ఓట్లు చొప్పున నమోదు చేయరాదన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నేరమన్నారు. ఓటుతో వ్యవస్థలో మార్పును తీసుకొచ్చే సత్తా యువతకే సాధ్యమవు తుందన్నారు. ఓటు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అన్నారు. ప్రజాస్వామ్యానికి వెన్నుముక లాంటి ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా ఉపయోగపడు తుందన్నారు. చైతన్య వంతమైన యువత ఓటును సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఎన్నికల వ్యవస్థ మరింత బలోపేతం అవుతుం దన్నా రు. ఓటు హక్కు వినియో గించుకోక పోతే జనాభా లెక్కల్లో లేనట్లేనన్నా రు. భాధ్యత యుతంగా ఓటు హక్కును వినియోగించు కోవాలన్నా రు. అక్షరా స్యత లేని వారు భాధ్యతగా ఓటు వేస్తున్న తరుణంలో చదువుకుంటున్న యువత పై ఎంత భాధ్యత ఉంటుందో ప్రతి ఒక్క విద్యార్థి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దారు ఎ.శిద్దేశ్వరరావు, ఆర్ఐ రాజశేఖర్, శ్రీసాయిడిగ్రీ అండ్ పిజి కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్ పి.శ్రీనివాసులు, అడపాల శివ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమాలను చూసే ఓటు వేయండి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరినాయిఅంటే వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వచ్చింటేనే జగన్మోహన్రెడ్డిని ఆదరించాలని, నవరత్నాల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరవేయాలనే లక్ష్యంతోనే జగన్మోహన్రెడ్డి మళ్లీ ఆంధ్రప్రదేశ్కు కావాలని ప్రజలు కోరుకోవాలని, తమ ఓటు ద్వారా రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు.

పుస్తక పఠనంతో మనో వికాసం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పుస్తకాలు కొని చదవడం ద్వారా మానసిక వికాసం ఏర్పడుతుందని హెడ్ కానిస్టేబుల్ పుష్పరాజు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కోడూరు టౌన్ లోని హెడ్ పోస్టాఫీసు వద్ద ఏర్పాటు చేసిన విశాలాంధ్ర సంచార వాహన ఇంఛార్జి శంకరయ్య అధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వలన ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు న్నారు. ఎంతో మంది కవులు, కళాకారులు కావాల్సిన విజ్ఞానం, చిన్న పిల్లలకు కావాల్సిన పుస్తకాలు లభించడం స్థానికుల అదృష్టం అన్నారు. విశాలాంధ్ర సంచార వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశాలాంధ్ర విలేఖరి వంకర సుబ్రమణ్యం, హెడ్ కానిస్టేబుల్ సుదాకర్ రాజు, సంచార వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష సమావేశంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రహ్మతీయ ఫంక్షన్ హాల్లో యాకూబ్ సాహెబ్ స్మశాన స్థలం విషయం పై పోలీసులు బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని చెప్పి అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్ బాబు, అలంఖాన్పల్లె లక్ష్మీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నజీర్, సత్తార్, సంఘ సేవకులు సలావుద్దీన్, సిపిఎం నారాయణరెడ్డి, సిపిఐ బాదుల్లా, సిఆర్వి ప్రసాద్, గద్దన్న, లోక్సత్తా నాయకులు కృష్ణ, ఆర్సి నిసార్, మైనుద్దీన్, మబ్బులు, అక్రమ్, దస్తగిరి, అల్లిక, సుబ్బరాయుడు, సమీరా, పాల్గొన్నారు.

దస్తావేజులేఖరుల ఉపాధిని దెబ్బతీసే జిఓ రద్దు చేయాలి

విశాలాంధ్ర రైల్వేకోడూరు: దస్తావేజులేఖరుల, స్టాంప్ వెండర్లను దెబ్బ తీసే కార్డ్ 2.0 జిఓను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పుల్లంపేట దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్లు కలిసి సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రం సమర్పించారు. 28 నవంబర్ 2023 నుండి 2 డిశంబర్ 2023 శనివారం వరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు దస్తావేజులేఖరులు స్టాంప్ వెండర్ల ఉపాధిని దెబ్బ తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపైనే ఆధార పడి జీవనం సాగిస్తున్న దస్తావేజులేఖరులు, స్టాంప్ వెండర్ల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే

విశాలాంధ్ర - రాజంపేట: బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పేర్కొన్నారు. మంగళవారం పూలే 133వ వర్ధంతి ని పురస్కరించుకొని ఈడిగపాలెంలోని "మహాత్మ జ్యోతిరావు పూలే" గారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. సూర్య, చంద్రులు ఉన్నంత కాలం ఆయన ప్రజల హృదయాలలో ఉంటారని, ఆయనను స్మరించు కోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని తెలియజేశారు.

సిపిఐ ఆధ్వర్యంలో పూలేకు నివాళులు

విశాలాంధ్ర- బద్వేల్ : సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక జేవీ భవనం నందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు పట్టణ కార్యదర్శి బాలు ఏరియా నాయకులు పడిగే వెంకటరమణ, పివి రమణ, పెంచలయ్య నాగేష్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

బర్రెలక్క గెలుపు భవిష్యత్‌కు మలుపు

విశాలాంధ్ర - వీరబల్లి : నిరుద్యోగుల అంశమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్రం కొల్లాపూర్ నియోజ కవర్గ అసంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి బర్రెలక్క (శిరీష)ను యువత గెలిపించాలని విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో మార్పు కోసం ఆమె చేస్తున్న పోరాటం చాలా గొప్పదని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని వృధా చేయవద్దని యువతను కోరుతున్నామన్నారు. సోషల్ మీడియాలో నూతన ట్రెండింగ్ తీసుకువచ్చి ప్రధాన పార్టీల అభ్యర్థులకు సైతం బర్రెలక్క ఇమేజ్ అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.ప్రజా సమస్యలపై పరిష్కారం కావాలంటే యువత భారీగా ఓటింగ్లో పాల్గొనాలని కోరారు.ప్రజా సమస్యలను అసెంబ్లీలో వినిపించడానికి ముందుకు వచ్చిన ఆమెకు కేటాయించిన విజిల్ గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో పూలే వర్ధంతి

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఓబీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కులాయప్ప ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 132వ (28 నవంబర్ 1890) వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కుళ్లాయప్ప మాట్లాడుతూ కుల ఆధారిత వివక్షను విమర్శించిన "గులాంగిరి" (బానిసత్వం) మరియు "సర్వజనిక్ సత్యధర్మ పుస్తకం" (ప్రజా నీతి పుస్తకం) అతని ప్రముఖ రచనలు. జ్యోతిరావు పూలే నవంబర్ 28, 1890న కన్నుమూశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర చైర్మన్ కోట పాటి లక్ష్మయ్య, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, బీసీ సెల్ నగర అధ్యక్షులు కల్లూరు వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశం లో మొదటి సారిగా మహిళల విద్య కోసం పాటుపడిన మహానుభావుడని, మనమందరం ఆయన అడుగు జాడల్లో నడవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజద్ బాష పిలుపునిచ్చారు. మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కడప నగరంలోని పాత బస్టాండ్ సర్కిల్ లోని మహాత్మ జ్యోతిబా పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబు, పలు పురు నాయకులు పూల మాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే కుల వివక్షతపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలు వెనుకబడిన తరగతుల కులాల వారు కాదని బి.సి.లు అంటే బ్యాక్ బోన్ క్లాస్ అని చెప్పి వెన్ను తట్టి మన ముఖ్యమంత్రి చేయి పట్టి ముందుకు నడిపిస్తున్న పరిస్థితిని మనం గమనిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బా రెడ్డి, తోట కృష్ణ, ఆదినారాయణ, బాదుల్లా, హెచ్ రహీం, నాయకురాళ్ళు టి వి సుబ్బమ్మ, మరియలు, నారాయణమ్మ, వివిధ కుల సంఘాల నాయకులు జెవి రమణ, వినోద్, సిందే భాస్కర్, పాల్గొన్నారు.

టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో: బడుగు బలహీన సామాజిక వర్గాల ఆశాజ్యోతి బీసీల హక్కులకై ఉద్యమించిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా టిడిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెడ్డయ్య యాదవ్ పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో శివప్రసాద్, రవి యాదవ్, మల్లీ, మహేష్, నాగేంద్ర, ఉత్తమరెడ్డి యాదవ్, శ్రీనివాసులు, వెంకట సుబ్బయ్య యాదవ్, విజయ్, ప్రసాద్, భాష, ఈశ్వరయ్య, ఒబులపతి తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పాత బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు, అలంకానిపల్లి లక్ష్మి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఇమ్రాన్, రాయల్ కరిముల్లా, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష, మేయర్ సురేష్ బాబు



గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించాలి

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు చర్యలు తీసు కోవాలని ఏపీ ఉద్యాన సలహా మండలి చైర్మన్ సంబటూ రు ప్రసాద్ రెడ్డి కోరారు. మంగళవారం నాడు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు నందు జరిగిన చిరుధాన్యాల విలువ జోడింపు పై నైపుణ్య శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం సందర్భంగా ఏరువాక కేంద్రం ఊటుకూరు, ఆత్మ కడప వారు సం యుక్తంగా వారం రోజులపాటు యువ రైతులకు చిరుధా నాల విలువల జోడింపు పై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో చిరుధాన్య పంటల ఆవశ్యకత, చిరుధాన్యాలు ఉత్పత్తిలో ఉండే పోషకాలు విలువలు, చిరుధాన్యాల సాగుకు అను కూలమైన నేలలు, వాతా వరణ పరిస్థితులు యాజ మాన్య పద్ధతులు వివరించా రు. అంతేకాకుండా పలు విజ్ఞాన యాత్రలు క్షేత్రస్థాయి లో చూపించి, వాటికి అవ సరమ య్యే యంత్ర పరికరా లు వాటి తయారీకి అయ్యే ఖర్చు వివరా లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం మరియు కెవికె శాస్త్రవేత్త లు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ వీరయ్య చిరుధాన్యాలపై యువ రైతులకు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామలక్ష్మి దేవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆత్మ డిపిడి పద్మలత, కెవికె శాస్త్రవేత్తలు శిల్పకళా, సాయి మహేశ్వరి, మహేష్ బాబు, పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - సుండుపల్లె : మహాత్మ జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి పురస్కరించుకొని రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు సుండుపల్లి మండల కేంద్రంలో నడిబడ్డన వెలిసిన జ్యోతిరావు పూలే విగ్రహానికి 133వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లం నాగేంద్ర, ఎంపీపీ రాజమ్మ, జడ్పీటీసీ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

పలువురితో 'గంగవరం' భేటీ

అసమ్మతి నేతలను ఏకతాటిపై తెచ్చే ప్రయత్నం

వ్యూహాత్మకంగా పావులు

దూకుడు పెంచిన 'శేఖర్‌రెడ్డి'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ అసమ్మతి నేతగా ముద్రపడి త్వరలో విపక్ష టీడీపీలో చేరేందుకు రంగం సిద్దం చేసుకున్న గంగవరం శేఖర్‌రెడ్డి మంగళవారం పలువురిని కలుసుకొని రాజకీయ అంశాలపై రహస్య మంతనాలు కొనసాగించడం చర్చనీయాంశంగా మారింది. గంగవరం తొలుత స్థానిక నడిఊరుకు చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సూర్యనారాయణరెడ్డి, ఆయన సోదరుడు మాజీ ఎంపీటీసీ బాలనారాయణరెడ్డిలను వారి స్వగృహంలో కలుసుకొని చర్చించారు. ఈ సోదరులిరువురు అధికార వైసీపీ పక్షాన ఉన్నారు. ఇటీవలి కాలంలో పార్టీ కార్యక్రమా లకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గంగవరం వీరిని కలుసుకోవ డంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలో గంగవరం సైకిల్ ఎక్కనున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా బలమైన వర్గాన్ని టీడీపీ వైపు మళ్లించేందుకు వీలుగా కసరత్తు ప్రారంభించారు. సన్నపురెడ్డి సోద రులతో చర్చిం చిన అనంతరం ఆయన పట్టణం లోని పలువురితో సమావేశం అయినట్లు సమా చారం. ఇప్పటికే గంగవరం రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన మరింత దూకుడుగా వ్యవహరించాలని భావిస్తున్న ట్లు గంగవరం సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. మండలా ల వారీగా అసమ్మతి నేతలను ఏకం చేసేందుకు గంగవ రం పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా గంగవరం టీడీపీ పక్షాన పనిచేస్తే ఆ పార్టీకి లబ్ది చేకూరే అవకాశాలు లేకపోలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నాడు ఉపయోగం.. నేడు నిరుపయోగం

విశాలాంధ్ర -రామసముద్రం: నాడు గ్రామానికి నీటి నిల్వచేసుకుని ఉపగకరంగా మారింది.. నేడు నీరున్న పట్టించుకునే వారు లేక నిరుపయోగంగా మారింది. మండలంలోని ఆర్ నడుంపల్లిపంచాయతీ బలసముద్రం గ్రామంలో గ్రామానికి తాగునీటి కోసం ట్యాంకు నిర్మించారు. అయితే కొన్ని సంవత్సరాలు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో గ్రామానికి నిర్మించిన త్రాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. నీరు పుష్కలంగా ఉన్న నేడు ఉపయోగము లోకి లేకుండా ట్యాంక్ చుట్టూ చెట్లు మొలచి నాయి నీరు నిలవ లేకుండా నేరుగా వదలడం వల్ల వృధాగా రోడ్డు పాలవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకును ఉపయోగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ ఒక్కటే బీసీల నిజమైన నేస్తం

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ పార్టీ ఒకటే బీసీల నిజమైన నేస్తం అని ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ పూలే గొప్ప సం ఘ సంస్కర్త అన్నారు. పూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఉత్తన్న,చెన్నకేశవ, బద్రి,రాఘవయ్య ,సుబ్బ రాయుడు,వినయ్ పాల్గొన్నారు.